:: "శ్రీమద్రామాయణం – **బా ల కాం డ** – సకలసంపత్ప్రదం" ::

:: రచన :- డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ : : : : **13.08.2021** ::

**01.** పల్లవి : కడు దివ్యరూపమా గరుడ వాహనమా ।
శ్రీహరి సేవాదీక్ష జ్ఞాన వైరాగ్య పక్ష ॥ ॥ కడు దివ్య ॥

**02.** చరణం : పుట్టీ పుట్టగనె అపూర్వ యుక్తి యుక్తుడవై ।
అమరలోకముల నుండి అమృతము తెచ్చితివి ।
వినత దాస్యము బాపి విష్ణు దాసుడైనావు ।
అన్ని కల్పాలలో వైకుంఠు సేవలో ॥ ॥ కడు దివ్య ॥

**03.** చరణం : శ్రీ తులసీ మాలికలు వరలక్ష్మీ హారాలు ।
వనమాలి ఎదదాల్చి శ్రీనాథుడయ్యాడు ।
నీ తనువుపై నిలిచి నిఖిల లోకాలు బ్రోచు ।
పెరియ తిరువడి నీది పెరుమాళ్ళు కొలువులో ॥ ॥ కడు దివ్య ॥

**04.** చరణం : నానా మహిమాన్వితుడా నాగాలంకృత దేహ ।
పూని ఉపరిచర వసువును బ్రోచిన మహానుభావ ।
పన్నగ కాళేంద్రుని పారద్రోలినావు, ఆ ।
మిన్నేరును ~~ఈ~~ వసుధన మిన్నగా నిలిపావు ॥ ॥ కడు దివ్య ॥

- - -